వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 26 ఫిబ్రవరి 2025



## శివ ఆరాధనతో మనిషికి మోక్షం

**శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు**

**షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**

షాద్ నగర్: ఫిబ్రవరి 25, (వాయిస్ టుడే ప్రతినిధి): శివారాధనతో మనిషికి మోక్షం లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. మహాశివరాత్రి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం దేవాలయంలోని శివలింగానికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. ప్రతి యేటా మహాశివరాత్రి పర్వదినాన శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో ఘనంగా పూజలు జరపడంతో పాటు జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం మన హిందూ ధర్మానికి నిదర్శనమని, మన ప్రాంత ప్రజల ఐక్యతకు సూచిక అని పేర్కొన్నారు. మహాశివరాత్రి హిందువులకు ప్రత్యేక పర్వదినం అని, ఆ రోజున శివుని ఆరాధిస్తే మోక్షం లభించడంతోపాటు ఆ వ్యక్తికి మంచి జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు ఉపవాసం అంటూ శివనామ స్మరణలో లీనమై ఉంటారని, ఈ పరిణామం మన భక్తికి, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. శ్రీ రామలింగేశ్వర స్వామి కృప వల్ల నియోజకవర్గ ప్రజలు, రైతులు సంతోషంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని లింగమూర్తి ని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతర మహోత్సవాలలో మౌలిక వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, పీఏసీఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా, హరి గౌడ్, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, చందు నాయక్, చంద్రశేఖర్, స్థానిక నాయకులు జనార్దన్ గౌడ్, రాజు యాదవ్, కిట్టు పంతులు, వాసు పంతులు, లింగం, రాములు, వెంకటేష్, ఆనంద్, గుండు అశోక్, కంది రాఘవేందర్ గౌడ్, పులిజాల నవీన్, దుమ్మని నవీన్, వెంకటేష్ గుప్తా, ఆంజనేయులు, శీలం శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, సాయి యాదవ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు కల్లు విక్రయించొద్దు: కామారెడ్డి ASP



కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 25: కామారెడ్డి సబ్ డివిజన్ పరిధిలో కల్లు డిపో యజమానులతో జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మంగళవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి కల్లు బట్టిలో కనీసం 6 సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని వారికి సూచించారు. 18 ఏళ్లలోపు పిల్లలను ఏట్టి పరిస్థితుల్లో కల్లు బట్టిలోకి రానివద్దన్నారు. కల్లు కాంపౌండ్లో మైనర్లు కనబడితే యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.



## ఘనంగా శివపార్వతుల కల్యాణం

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 25: కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి హనుమాన్ ఆలయంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య వివాహం జరిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హెూమం చేపట్టారు. ఉదయం 8 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మండల పూజలు, పంచసూక్త హావనము, రుద్ర హావనము నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

# సిసిఐ పత్తి కొనుగోళ్లపై సిబిఐ విచారణ జరపాలి

**- డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్**



ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్, వాయిస్ టుడే : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు శాపంగా మారిందని, అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం సిర్పూర్ కాటన్ మిల్లు వద్ద పత్తి రైతులను, మిల్లుల యాజమాన్యాలను కలిసి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సిసిఐ పత్తి కొనుగోలు నిలిపివేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంకేతిక లోపాలను కారణంగా చూపుతూ, ప్రైవేట్ దళారులకు లాభం చేకూర్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. సిసిఐ సాంకేతిక లోపాలపై అనుమానాలు ఉన్నందున, సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

**రైతులను దోచుకుంటున్న ప్రైవేట్ దళారులు..**

సిసిఐ కొనుగోలు ఆపడం వల్ల క్వింటాల్‌కు రూ. 7,421 బదులుగా, ప్రైవేట్ దళారులు రూ. 6,500 మాత్రమే ఇచ్చి రైతులను అన్యాయానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తేమ, క్వాలిటీ వంటి కారణాలు చూపించి, రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ 15 రోజులపాటు రోడ్లపై పడిగాపులు కాసేలా చేయడం దారుణమని అన్నారు.

**రైతుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్, బిజెపి..**

రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిసిఐతో కానీ, కేంద్ర ప్రభుత్వంతో కానీ మాట్లాడలేదని ఆరోపించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కూడా రైతులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తెలంగాణలో ఇద్దరు బిజెపి కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది ఎంపీలు, స్థానిక సిర్పూర్ ఎమ్మెల్యే ఉన్నా రైతుల సమస్యలపై ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. కేంద్ర వ్యవసాయమంత్రితో మాట్లాడి, సిసిఐ మార్చి 15 వరకు పత్తి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**కేసిఆర్ హయాంలో ఇలాంటి సమస్యలు లేవు...**

కేసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, రైతుబంధు ద్వారా సమయానికి పెట్టుబడి సాయం అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా, రుణమాఫీ, కౌలు రైతులకు రూ. 15,000, రైతు కూలీలకు రూ. 12,000 ఇస్తామని హామీ ఇచ్చి, అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని విమర్శించారు.

**రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం...**

మార్చి 15 వరకు సిసిఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు చేపట్టకపోతే, రైతులతో కలిసి జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన బిఆర్ఎస్ అండగా ఉంటుందని ప్రకటించారు.



## సంపత్ కుటుంబాన్ని పరామర్శించిన నల్లమోతు సిద్దార్ధ

మిర్యాలగూడ ఫిబ్రవరి 25 (వాయిస్ టుడే ప్రతినిధి) : మిర్యాలగూడ పట్టణము లోని వినోభానగర్ కు చెందిన కోడిరెక్క సంపత్ అనుమానాస్పదంగా నిన్న రాత్రి స్వర్గస్తులయినారు. స్థానిక నాయకులు, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు యర్రమళ్ళ దినేష్ ద్వారా సమాచారం తెలుసుకున్న బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్ధ సంపత్ స్వగృహానికి వెళ్ళి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి , సంపత్ మృతి పట్ల ప్రగడా సంతపాన్ని తెలియజేసి, సంపత్ మృతి పట్ల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.తదుపరి సంపత్ కుటుంబసభ్యులను ఓదార్చి మనో ధైర్యాన్ని కల్పించారు.. మీ కుటుంబానికి పార్టీ మరియు నేను ఎప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం తక్షణ ఆర్థికసహాయ0 కింద 20 వేల రూపాయలు సంపత్ కుటుంబసభ్యులకు సిద్ధార్ధ అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో సిద్ధార్ధ తో పాటు ఉద్యమ నాయకులు, పట్టణ సీనియర్ నాయకులు యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు యర్రమళ్ళ దినేష్ ,బల్లెం అయోధ్య, శిరసనగండ్ల ఈశ్వర్ చారి, వింజం శ్రీధర్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎండి. షోయబ్ ఖాన్, చార్లీ, కోడిరెక్క చిన్నప్ప, అశోక్, బల్లెం శివరాం, అమర్నాధ్, జి.మహేష్ గౌడ్ సంపత్ బంధువులు, కుటుంబసభ్యులు ఉన్నారు.

## ఆమనగల్లు దేవాలయం కాకతీయుల వైభవానికి చిహ్నాం

**శ్రీ రామలింగేశ్వర దేవాలయం సర్వం సుందరం**

**ప్రతిష్ట నిఘాతో పోలీస్ బందోబస్తు: దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు**



నల్లగొండ ఫిబ్రవరి 25 ( వాయిస్ టుడే ప్రతినిధి): జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల రద్దీ దృష్ట్యా భక్తుల కోసం సకల సౌకర్యాలు కల్పించామని ఆమనగల్ దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శివరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని భక్తుల కోసం సకల సౌకర్యాలు.వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే దేవాలయాన్ని ప్రత్యేక రంగులతో అలంకరణ చేసి సర్వం సుందరంగా తీర్చిదిద్దామని చెప్పారు. తెల్లవారుజాము నుంచే దేవాలయ ప్రధాన అర్చకులు రెంటాల మణిశర్మ, సతీష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించబడునని అన్నారు. ఆమనగల్ శ్రీరామలింగేశ్వర దేవాలయం కాకతీయుల చిహ్నానికి నిలిచిందని చెప్పారు. ఈ దేవాలయం జిల్లాలోనే పురాతన దేవాలయంగా పేరుగాంచిన దేవాలయంగా పేరుందన్నారు.

## ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా రైతు భరోసా రుణమాఫీ అమలు చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి**



సూర్యాపేట ,ఫిబ్రవరి25( వాయిస్ టుడే ప్రతినిధి): ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా రైతు భరోసా మరియు రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బెరర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికీ ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ఎన్నికల ముందు రెండు లక్షల వరకు తీసుకున్న రైతులు బ్యాంకుకు అప్పులు చెల్లించవద్దని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి నేటికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి గెలిపించిన ప్రభుత్వ రైతాంగానికి కేంద్రం చెల్లించాల్సిన వడ్డీ కూడా చెల్లించకపోవడంతో రైతాంగం తీవ్ర అప్పులలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన రైతుబంధు కన్నా ఎక్కువగా రైతాంగానికి రైతు భరోసా పేరుతో ఎకరానికి 15000 చొప్పున ఇస్తామని చెప్పి నేటికీ సక్రమంగా ఏ రైతులకు కూడా డబ్బులు జమ చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇస్తానని చెప్పిన రెండు లక్షల రుణమాఫీ మరియు రైతు భరోసా వెంటనే అమలు చేయాలని సన్నధాన్యం కు బోనస్ 500 రూపాయలు అందరి ఖాతాలలో వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండా వెంకటరెడ్డి జిల్లా ఆఫీస్ బేరర్స్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కందాల శంకర్ రెడ్డి,దుగ్గి బ్రహ్మం,మందడి రామిరెడ్డి, దేవరం వెంకటరెడ్డి,బెల్లంకొండ సత్యనారాయణ,ఉప్పలయ్య, పల్లా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు తగిన న్యాయం చేస్తాం

**తుంబూరు దయాకర్ రెడ్డి**

పాలేరు, ఫిబ్రవరి 25(వాయిస్ టుడే ): తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు తగిన న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి తెలిపారు. కూసుమంచి మండల వర్కింగ్ జర్నలిస్టులు మంగళవారం ఖమ్మంలో పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు దయాకర్ రెడ్డితో మాట్లాడుతూ...జర్నలిస్టులు అనేక సమస్యలతో సతమతపడుతున్నారని,గడిచిన ఇరువై ఏళ్ళ నుంచి చాలా మంది జర్నలిస్టులు తమ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారని గత ప్రభుత్వాలు మా సమస్యలను పరిష్కరించలేదని చెప్పారు.సమాచార శాఖ మంత్రిగా, స్థానిక ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి శ్రీనివాసరెడ్డి జర్నలిస్టులతో అనేక సార్లు చర్చించారని తమ సమస్యలను పరిష్కరిస్తారనే ప్రగాఢ విశ్వాసం ఉందని వివరించారు..దీనికి స్పందించిన కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు,మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్,మండలం జర్నలిస్టులు పెంద్ర అంజయ్య,సారబుడ్ల గోవింద రెడ్డి,కొండా శ్రీనివాస్ రావు, మాతంగి భార్గవ్, గరిణి నాగేశ్వరరావు, కొలికపొంగు సతీష్,ఇరుగు శ్రీనివాస్ రావు, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, పోశం నాగార్జున, భూక్యా రాజేష్, రాయబారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 25: ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను మొత్తం 2022 మంది ఓటర్లు కాగా అందులో పురుషులు 1068 మంది మహిళలు 954 మంది ఉన్నారని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ 100% తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. 23 మండలాలకు గాను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. రేపు కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల నందు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి సామాగ్రిని తీసుకొని అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు మరియు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ లైట్లు ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లను ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్ ద్వారా నిశితంగా పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం అత్యవసర వైద్య సహాయం అందించేందుకుగాను అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం అధికారులు పోలింగ్ సామాగ్రిని నిర్దేశిత పద్ధతి ప్రకారమే ప్యాకింగ్ చేసి నేరుగా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు చేరవేయాలి అన్నారు. నల్గొండ రిసెప్షన్ సెంటర్లో ఎవరికైతే డ్యూటీ వేసిన అధికారులు 27వ తారీకు ఉదయమే అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు ఎవరిని అనుమతించరాదని, అంటే ఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించటం. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎలక్షన్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, ఎన్ఐసి అధికారి సుశీల్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.